


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు


## టౌన్ ప్లానింగ్‌పై సభ్యులు గరం గరం



- పలు సమస్యలపై గళం విప్పిన కార్పొరేటర్లు
- సమావేశం నుంచి వెళ్లిపోయిన కార్పొరేటర్ కర్తం
- ఖర్చులు తగ్గించాలన్న డిప్యూటీ మేయర్ రూప్

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

నగర పాలక సంస్థ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో పలు సమస్యలపై కార్పొరేటర్లు గళం విప్పారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కౌన్సిల్ సమావేశ మందిరంలో మేయర్ స్రవంతి జయవర్ధన్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ స్రవంతిజయ వర్ధన్ ముందుగా డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్‌కు మాట్లాడవలసిందిగా అవకాశం కల్పించారు. దీంతో రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. అజెండాలో ఇన్ని అంశాలు పెట్టడం ఇంత పెద్ద అజెండాను తాను ఎప్పుడూ ఇంత వరకు చూడ లేదని అసహనం వ్యక్తం చేశారు. అజెండాలో 100 శాతం రాటిఫికేషన్ ఉండడం మనం చేసే తప్పు అన్నారు. ఇకనైనా ప్రజలకు ఉపయోగపడే విధంగా వారు మనల్ని గుర్తించే విధంగా కౌన్సిల్ ఉండాలన్నారు. అదేవిధంగా నెల్లూరు కార్పొ రేషన్‌లో ఆదాయం కంటే ఖర్చులు ఎక్కువ అవుతు న్నట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదాయ వనరులు ఉన్న విజయవాడ కార్పొరేషన్ కంటే



నెల్లూరు లోనే ఏడాదికి 8 కోట్లు ఖర్చులు చూపడం ఏమిటని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. మేయర్ స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ.. ప్రజలకు ఉపయోగపడే విధంగా అజెండాను రూపొందించడం జరిగిందని సభ్యులు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు. అనంతరం మరో డిప్యూటీ మేయర్ సయ్యద్ తహసీన్ మాట్లాడుతూ.. అధికారులు కార్పొరేటర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యను పరిష్కరించినందుకు ఆమె అభినందనలు తెలిపారు. 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. కౌన్సిల్ అంటే ఏమిటి, కార్పొరేటర్లు పాత్ర ఏంటి

-మిగతా 2లో

## జగన్ చూసేందుకు వచ్చిన వారిపై కేసులు కడదామంటే.. జైళ్లు సరిపోవు



- జగన్ పర్యటనను అడ్డుకునేందుకు కూటమి అనేక రకాల కుట్రలు
- మాజీ మంత్రి అనిల్ యాదవ్ స్పష్టం

నెల్లూరు, మేజర్‌న్యూస్ :

మాజీ సీఎం జగన్ పర్యటనలకు ఆశేష స్పందనను కూటమి ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతోందని, జగన్‌ను చూడడానికి వచ్చే వారిపై కేసులు కడదామంటే జైళ్ళ సరిపోవని వైసీపీ మాజీ మంత్రి, పొలిటికల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ అనిల్ కుమార్ యాదవ్ విమర్శించారు. బుధవారం నల్లపురెడ్డి ప్రసన్న కుమారుడు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వచ్చిన ఒక్క సంవత్సరంలోనే వైఫల్యం చెందిందని ఆరోపించారు. అక్రమ కేసులో గోవర్ధన్ రెడ్డిని అరెస్ట్ చేసి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ప్రసన్నకుమార్‌రెడ్డి

-మిగతా 2లో

## మా ప్రతి అడుగు ప్రజల కోసమే



- ఒక్క 24వ డివిజన్ లోనే 5.60 కోట్ల అభివృద్ధి పనులు
- టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో తాము పని చేస్తున్నామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధరరెడ్డి పేర్కొన్నారు.

2లో

## వైఎస్ జగన్ జిల్లా పర్యటన షరతులతో కూడిన అనుమతి

- 6 డ్రోన్లు, 40 సీసీ కెమెరాలతో పటిష్ట బందోబస్తు
- అధికారిక అనుమతులు కలిగిన వారికే ప్రవేశం
- జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ ఏఆర్ దామోదర్



అనంతపురం అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురువారం జిల్లా పర్యటనకు విచ్చేయనున్న సందర్భంలో, భద్రతా పరంగా జడ్ ప్లస్ కేటగిరీ సెక్యూరిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంచార్జి ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. హెలిప్యాడ్ అనుమతులు కూడా జారీ చేశామని, మాజీ ముఖ్యమంత్రికి పూర్తిస్థాయి జడ్ ప్లస్ భద్రత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు చెముడుగుంట హెలిప్యాడ్ వద్దకు చేరుకుని, అక్కడినుంచి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని నెల్లూరు సెంట్రల్ జైల్లో ములాకత్ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం నెల్లూరు టౌన్‌లోని మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లి కలవనున్నట్లు పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఎటువంటి ప్రజా సమావేశాలు నిర్వహించడం లేదని, ఆర్గనైజర్లు స్పష్టం చేసినందున

-మిగతా 2లో

## వ్యవసాయాన్ని రైతుకు లాభదాయంగా తయారు చేయాలి

జిల్లా కలెక్టర్ ఆనంద్

నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

ఆధునిక టెక్నాలజీ ఆసరాగా వ్యవసాయాన్ని రైతుకు లాభదాయకంగా తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆనంద్ కోరారు. బుధవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో అగ్రిస్టాక్, ఆర్టిఫిషియల్ ఇంటలి జెన్స్ ద్వారా తీసుకువచ్చే

-మిగతా 2లో



# మా ప్రతి అడుగు ప్రజల కోసమే

## ఒక్క 24వ డివిజన్‌లోనే 5.60 కోట్ల అభివృద్ధి పనులు - టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 24వ డివిజన్, కనుపర్తిపాడు గిరిజన సంఘం నందు 30లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 24వ డివిజన్ అభివృద్ధికి 5.60 కోట్ల రూపాయల నిధులు కేటాయించామని పేర్కొన్నారు. 24వ డివిజన్ పేద, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా నివసిస్తున్న ప్రాంతమని, 24వ డివిజన్‌ను అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణల సహకారంతో నెల్లూరు రూరల్‌లో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎక్కడికక్కడ ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరవ శ్రీనివాసులు, కో క్లస్టర్ ఇంచార్జ్ రాఘవేంద్ర రావు, 24వ



డివిజన్ టిడిపి అధ్యక్షులు గుండాల రవి, టిడిపి నాయకులు చెవిరెడ్డి అశోక్ రెడ్డి, పులి హరికృష్ణ యాదవ్, భీమతాటి సుధాకర్, ఉయ్యాల జగన్, కాలికి శేషా రెడ్డి, ఏటూరి భరత్, చిట్టిబాబు, బి. సుధాకర్, మనోహర్ రెడ్డి, సుధాకర్, గుండాల మస్తానయ్య, హరిప్రసాద్, యాదగిరి, సి. హెచ్. శ్రీనివాసులు, కాపా భాస్కర్ నాయుడు, బత్తల రాము, ఎస్.కే.సలీమ్, సి. హెచ్. సుధాకర్, కోటేశ్వరరావు, సురేందర్ రెడ్డి, రాజా, వడ్లపూడి సుమన్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనాథ్, రామయ్య, శ్రీనివాసులు (ఆర్.కె.), మాల్యాద్రి రెడ్డి, మాలకొండ రెడ్డి, తాటి సుధాకర్, శ్రీకోలన శ్రీనివాసులు రెడ్డి, మనోహర్, ఏడుకొండలు, వెంగయ్య, తాలూరు సురేష్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని రైతుకు లాభదాయంగా తయారు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నూతన వ్యవసాయ మార్పులపై వ్యవసాయ అధికారులకు కార్యశాల (వర్క్ షాప్) నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అగ్రిస్టాక్ అనేది రైతు రిజిస్ట్రీ, జియో-రిఫరెన్స్ విలేజ్ మ్యాప్స్ మరియు క్రాప్ సోన్ రిజిస్ట్రీతో సహా ముఖ్యమైన వ్యవసాయ డేటాసెట్‌లను ఏకీకృతం చేసే సమాఖ్య అన్నారు. ఈ డేటాసెట్‌లు యూనిఫైడ్ ఫార్మర్ సర్వీస్ ఇంటర్‌ఫేస్ ద్వారా ఏకీకృతం చేయబడతాయని, బ్యాంకులు, బీమా సంస్థలు, వ్యవసాయ సాంకేతిక సంస్థలు, ప్రభుత్వ విభాగాలతో సహా వాటాదారుల మధ్య సజావుగా డేటా భాగస్వామ్యాన్ని అనుమతిస్తుందన్నారు. అదేవిధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరివర్తన సామర్థ్యాన్ని అందిస్తుందని, బహుభాషా చాట్‌బాట్‌లు, ప్రెసిషన్ ఫార్మింగ్ టూల్స్, రియల్-టైమ్ అనలిటిక్స్, ఇమేజ్-బేస్డ్ పెస్ట్, డిసీజ్ డయాగ్నస్టిక్స్ వంటి అప్లికేషన్లు వ్యవసాయ పద్ధతులను విప్లవాత్మకంగా మార్చగలవని తెలిపారు. ఈ రెండింటి కలయికతో దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు ఉపయోగపడే సమస్త సమాచారంతో కూడిన సరికొత్త మొబైల్ ఇంటర్ఫేస్ ఎపిఎఐయంఎస్ పేరుతో ఆవిష్కరించారన్నారు. ఇందులో ఇప్పటికే రైతులకు అందజేస్తున్న సేవలతోపాటు, పంటల ఫోటోలు మ్యాప్ చేయడం ద్వారా పంటకు సంబంధించిన తెగుళ్ల సమాచారం, అందుకు ఉపయోగించాల్సిన పిచికారి మందుల సమాచారం రైతులు నేరుగా తెలుసుకోవచ్చునన్నారు. తద్వారా వ్యవసాయ ఉత్పత్తిని పెంచుకోవడమేగాక మార్కెటింగ్ సదుపాయాలు కూడా విస్తృతపరచుకోవచ్చునని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలవడమే కాకుండా, ఆహార భద్రత, ఉపాధి, జీవనోపాధిని నిర్ధారించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వ్యవసాయంలో ఆధునిక టెక్నాలజీను మేళవించి వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా తయారు చేయటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, జిల్లా హార్టికల్చర్ అధికారి సుబ్బారెడ్డి, జిల్లా కోపరేటివ్ అధికారి గుర్రప్ప మార్కెటింగ్ ఏడి అనిత తదితరులు పాల్గొన్నారు.

## జగన్ చూసేందుకు వచ్చిన వారిపై కేసులు కడదామంటే జైళ్లు సరిపోవు

(మొదటి పేజీ తరువాయి)

ఇంటిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకపోగా, ప్రసన్న కుమార్ రెడ్డిపైనే కేసులు పెట్టడం ఘోరమన్నారు. కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిన కాకాణి గోవర్ధన్ రెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని పరామర్శించడానికి వస్తున్న జగన్ పర్యటనలో ఆంక్షలు విధిస్తున్నారు. జగన్ పర్యటన అడ్డుకునేందుకు జిల్లాలో 2 వేల మందికి నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. జనాలు రాకుండా అడ్డుకొని జగన్ పర్యటనకు ఎవ్వరూ రాలేదని చెప్పుకోవడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగమన్నారు. ఎస్పీ దగ్గర నుండి ఎస్‌ఐ వరకూ ప్రెస్‌మీట్‌లు పెట్టి బెదిరింపులకు గురిచేస్తున్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు కేసులకు బయపడరని హెచ్చరించారు. ఈవీఎం ట్యాంపరింగ్‌తో నేడు అధికారం కోల్పోయి ఉండవచ్చు, జగన్ పట్ల అభిమానం తగ్గలేదని పేర్కొన్నారు. జిల్లాలో కొత్తగా రాజకీయలోకి వచ్చే వారే శాశ్వతంగా ఉండిపోతాం అనుకుంటున్నామని, అధికారం శాశ్వతం కాదని గుర్తుపెట్టుకోవాలన్నారు. వైసిపీకి పోరాటాలు, అక్రమ కేసులు కొత్తేమి కాదని తెలిపారు. జగన్ పర్యటనకు జిల్లాలో ఉన్న ప్రజలందరూ కదిలి వచ్చి జగన్ అన్నకు అండగా నిలవాలని కోరారు. కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులపై ఉద్దేశపరంగా కేసులు పెట్టి రిటైర్డ్ అయిపోతామనుకుంటే పొరపాటు అని, తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే వారికి తగిన మూల్యం చెల్లిస్తామని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మో



హన్ రెడ్డికి స్వాగతం పలికే హక్కును పోలీసులు హరిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడు వస్తుంటే కార్యకర్తలు, ప్రజలు రాకూడదనే హక్కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డి పర్యటన అంటే కూటమి నాయకులు ఉచ్చ పోసుకుంటున్నారా అని తెలిపారు. పరిపాలన పక్కన పెట్టి కక్ష్య సాధింపులో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. పవన్ కళ్యాణ్ పాలన పెట్టి సినిమాలు ప్రమోషన్స్ చేసుకుంటున్నాడని పేర్కొన్నారు. తనపై పోలీసుల అక్రమ కేసులు పెట్టినంతమాత్రన కేసులకు భయపడేది లేదని అవసరమైతే జైలుకు పోవడానికి సిద్దంగా ఉన్నానని హెచ్చరించారు. 2024లో పట్టుకున్న 11 నగదును లిక్కర్ స్కాం అని చెప్పి జగన్‌కు ఆపాదిస్తున్నారని తెలిపారు. జగన్‌పై అక్రమంగా లిక్కర్ కేసును అంట కట్టడానికి ఎవ్వరినో బెదిరించి తీసుకొచ్చిన డబ్బు అక్కడ ఉంచి లిక్కర్ స్కాం అంటున్నారని పేర్కొన్నారు.

## వైఎస్ జగన్ జిల్లా పర్యటన.. షరతులతో కూడిన అనుమతి

(మొదటి పేజీ తరువాయి)

తగిన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజా సభలకు ఎటువంటి అనుమతి కోరలేదు, ఇవ్వలేదన్నారు. సెంట్రల్ జైలు హై రిస్ట్రిక్టెడ్ ఏరియా కావడంతో కేవలం అధికారిక అనుమతులు కలిగిన వారికే ప్రవేశం కల్పిస్తామని తెలిపారు. ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ప్రస్తుతం 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ఊరేగింపులు, సభలు, బైక్ ర్యాలీలు, రోడ్ షోలు నిర్వహించడానికి అనుమతులు ఇవ్వలేదని చెప్పారు. రెచ్చగొట్టే నినాదాలు, బ్యానర్లు, ప్లకార్డులు వాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లాడ్జీలు, చెక్ పోస్టులు, వాహనాల తనిఖీలు చేపడుతున్నట్టు తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు నాయకులు, ఆర్గనైజర్లు, ప్రజలు పోలీసులతో సమన్వయంగా వ్యవహరించాలని కోరారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటులో భాగంగా ట్రాఫిక్‌పరంగా అన్ని భద్రతా సెక్టార్‌లను కవర్ చేస్తున్నామని, రూట్ భద్రతను పటిష్టం చేశామని తెలిపారు. పూర్తిస్థాయి యాక్సెస్ కంట్రోల్‌తో విధులు నిబద్ధతతో నిర్వర్తించాలని అధికారులకు సూచించారు.

## టౌన్ ప్లానింగ్‌పై సభ్యులు గరం గరం

(మొదటి పేజీ తరువాయి)



అని ప్రశ్నించారు. గత సమావేశంలో సభ్యులు అడిగిన సమస్యలు ఒకటి పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ సమస్య పరిష్కారమైందని అంటూ సభ నుంచి ఆయన వెళ్లిపోయారు. 20 వ డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్ బాబు మాట్లాడుతూ తమ ప్రాంతంలో సమస్యలు ఉంటే వాటిని అధికారులు తమ దృష్టికి తెచ్చి పరిష్కరిస్తే బాగుంటుందని అన్నారు. అలా కాకుండా మీరు మాకు చెప్పకుండా ఆ సమస్యలు పరిష్కరిస్తే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు. 11వ డివిజన్ కార్పొరేటర్ గోతం అరుణ మాట్లాడుతూ అధికారులు చెప్పిన మాట వినడం లేదని తెలిపారు. దీంతో మేయర్ అలా ఎవరైనా ఉంటే కమిషనర్ దృష్టికి తీసుకురావాలని అన్నారు. దీంతో కమిషనర్ నందన్ మాట్లాడు తూ.. ఎవరైనా అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరిపై చర్యలు తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. 7వ డివిజన్ కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి మాట్లాడుతూ.. ఎన్ని అక్రమ నిర్మాణాలు, అక్రమ లేఔట్ లపై చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఎన్ని అక్రమ నిర్మాణాలకు జరిమానాలు విధించాలని అన్నారు.అలాగే గతంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో మార్ట్‌గేజ్ విడుదలకి సంబంధించి ఫోర్జరీ సంతకాల వ్యవహారానికి సంబంధించి దానిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. 46 డివిజన్ కార్పొరేటర్ వేలూరు మహేష్ మాట్లాడుతూ.. చెత్త తొలగింపుకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ పెట్టి తొలగిస్తే బాగుంటుందని సూచించారు. అదేవిధంగా నగరంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని ఆయన తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఆటోలు, అంబులెన్సులు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సరేనా పార్కింగ్ వసతి లేకపోయినా షాపింగ్ మాల్స్‌లకు అనుమతులు ఇస్తున్నారని ఆయన అన్నారు. భవన నిర్మాణం కట్టిన తర్వాత జరిమానా విధించే బదులు కట్టకముందే వాటిపై చర్యలు తీసుకుంటే బాగుంటుందన్నారు. కోఆప్షన్ సభ్యుడు నూనె మల్లికార్జున్ యాదవ్ మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్, నగర పరిధిలో అక్రమ నిర్మాణాలు ఎక్కువ అవుతున్నట్లు ఆయన తెలిపారు. ఇవే 90 శాతం వరకు ఉన్నాయని ఆయన సమావేశంలో తెలిపారు. వీటివల్ల రాబోయే కాలంలో ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. నెల్లూరుకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని అలాంటి ఇక్కడ రోడ్లు, కాలవలు ఆక్రమణకు గురవుతున్నాయని తెలిపారు. 8వ డివిజన్ కార్పొరేటర్ మొగళ్ళపల్లి కామాక్షి దేవి మాట్లాడుతూ.. గత మూడు నెలల నుంచి పబ్లిక్ హెల్త్ అధికారులు తాగునీటి పథకం కోసం రోడ్లు తవ్వి నాసిరకంగా ప్యాచ్‌లు వేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలు దుమ్ము ధూళితో ఇబ్బందులు పడుతున్నట్లు ఆమె తెలిపారు. వీటిపైన పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేదని ఆమె తెలిపారు. ఆప్షన్ సభ్యులు జమీర్ వాళ్లు సమస్యలపై మేయర్ స్రవంతి జయవర్దన్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సమావేశంలో 32 డివిజన్ కార్పొరేటర్ అవినాష్, పలువురు సభ్యులు పలు సమస్యలపై మాట్లాడారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో 111 మెయిన్, 6 సప్లిమెంటరీ, 15 టేబుల్ అజెండాలో, మొత్తం 132 తీర్మానాలను అజెండాగా ప్రకటించగా అన్నింటిని కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు.

# కత్తెర పురుగు పట్ల రైతులు జాగ్రత్త వహించాలి




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు మహమ్మారిలా దాపురించిందని ఈ పురుగు దాడి వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సరైన జాగ్రత్తలు పాటిస్తే పంట నష్టం జరగకుండా ఉంటుందని మండలవ్యవసాయ శాఖ అధికారి వాసు తెలిపారు. బుధవారం మండలంలోని బుక్కాపురం చింతలపాలెం గ్రామాలలో మొక్కజొన్న పంట సాగు చేస్తున్న రైతులతో కలిసి శాస్త్రవేత్త సురేఖ దేవి కలిసి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ.. మొక్కజొన్న పంట లో కత్తెర పురుగు నివారణకు సమగ్రమైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జీవ, రసాయన పద్ధతులు అవలంబించడం వలన నియంత్రించుకోవచ్చు అని తెలిపారు. యాంత్రిక పద్ధతులు చిన్నచిన్న మొక్కలపై పురుగు ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు చేతులతో పురుగులను ఏరివేయడం మంచిదన్నారు. రాత్రి సమయంలో పురుగులు ఆకర్షించడానికి లైట్ ట్రాప్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. పంటపొలంలో పక్షులు వాడడానికి కొమ్మలు లేదా ఇతర ఏర్పాట్లు చేయడం ద్వారా సహజంగా పురుగులను నియంత్రించవచ్చని తెలిపారు. కత్తెర పురుగులు ఆకర్షించడానికి లింగాకర్షణ బుట్టలను ఉపయోగించవచ్చన్నారు. కత్తెర పురుగు నివారణకు వ్యవసాయ అధికారులు సూచించిన పురుగుమందులను నిబంధనల మేరకు పిచికారీ చేసి నివారించుకోవచ్చునన్నారు. రైతు తన పంటను క్రమం తప్పకుండా గమనిస్తూ ఉండాలన్నారు. తెగులు సోకిన మొక్కను గుర్తించి వెంటనే పొలం నుండి తొలగించాలన్నారు. వ్యవసాయ అధికారులు సూచించడం సూచించిన మందులను తగిన మోతాదులో ఉపయోగించాలన్నారు సమగ్ర సస్యరక్షణ పంటకు శ్రీరామరక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు వివోఏలు తదితరులు ఉన్నారు.

# జడ్పీ సీఈఓతో కలిసి పర్యటించిన ఎంపీడీఓ



**కావలి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా పరిషత్ సీఈవో మోహన్ రావు ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవితో కలిసి బుధవారం కావలి రూరల్ మండలంలోని చెంచుగానిపాలెం చెత్త సేకరణ ఏ విధంగా జరుగుతుందో పరిశీలించారు. అక్కడనుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వచ్చారు. అనంతరం కావలి పట్టణంలోని రైల్వే రోడ్‌లో ఉన్న మీసేవ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిఎల్‌డివో కార్యాలయ పనులను పరిశీలించారు. పెట్రోల్ బంకులను అక్కడ ప్రదేశాలను కూడా పరిశీలించడం జరిగింది. అనంతరం జడ్పీ సీఈవో మోహన్ రావు మాట్లాడుతూ.. కావలి పట్టణంలో పట్టణంలో డిఎల్‌డిఓ కార్యాలయం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైల్వే రోడ్లో మీసేవ కార్యాలయాన్ని ఎన్నిక చేయడం జరిగిందని అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగిందన్నారు. ఆగస్టు 15వ తేదీన కార్యాలయాన్ని ప్రారంభించాలని, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ పర్యవేక్షణ నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే జడ్పీ బాయ్స్ హై స్కూల్ ప్రక్కన ఉన్న గ్రౌండ్లో 25 సంవత్సరాల నుండి చాలా మంది పేద ప్రజలు ఆక్రమించుకొని నివాసం ఉంటున్నారని, వారందరికీ కూడా నీవే స్థలాల పట్టాలు ఇవ్వాలని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి జిల్లా కలెక్టర్ కి తెలియజేయడంతో వారి ఆదేశాల మేరకు ఈ స్థలాన్ని కూడా పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో ఎండ్ - ఓ చెక్ ప్రారంభం

- మహిళల జననేంద్రియ క్యాన్సర్లపై అపోలో ప్రత్యేక దృష్టి
- సమాజిక బాధ్యతలో భాగంగా ఎండ్ - ఓ చెక్ ప్రారంభం
- నెల్లూరులో ప్రారంభించిన డాక్టర్ శ్రీరామ్ సతీష్




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు అపోలో హాస్పిటల్లో 45 ఏళ్లు దాటిన మహిళలకు సోకే జన నేంద్రియ కేన్సర్లను ముందుగానే గుర్తించి వారికి సరైన చికిత్స అందించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించేందుకు నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో 'ఎండ్–ఓచెక్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ తెలియజేశారు. బుధవారం నెల్లూరు అపోలో హాస్పిటల్ లో సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ జివివి ప్రసాద్ రెడ్డి, ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ హరిత, యూనిట్ హెడ్ బాలరాజుతో కలిసి డాక్టర్ శ్రీరామ్ సతీష్ ప్రారంభించారు. అనంతరం ఆంకాలజీ వైద్య బృందంతో కలిసి ఆయన మాట్లాడారు. అండాశయ, గర్భాశయ క్యాన్సర్లు మహిళలను ప్రభావితం చేసే మొదటి ఐదు క్యాన్సర్లలో కొనసాగుతున్నాయని చెప్పారు. భారతదేశంలో క్యాన్సర్ వ్యాధి నివారణకు అపోలో సంస్థ సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తుందని వెల్లడించారు. ఇందులో భాగంగా 45 ఏళ్లు దాటిన మహిళలకు సోకే జననేంద్రియ క్యాన్సర్లు అయిన అండాశయ, గర్భాశయ క్యాన్సర్ల నివారణకు 'ఎండ్ – ఓ చెక్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు డాక్టర్ శ్రీరామ్ సతీష్ పేర్కొన్నారు. భారతదేశంలోని అన్నీ అపోలో హాస్పిటల్స్, అపోలో క్యాన్సర్ హాస్పిటల్స్‌లో ఈ కార్యక్రమం ప్రారంభమైందని అందులో భాగంగా నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో కూడా ప్రారంభించామన్నారు. 'ఎండ్ – ఓ చెక్' కార్యక్రమంలో భాగంగా 45 ఏళ్లు దాటిన మహిళలకు జన నేంద్రియ క్యాన్సర్లకు సంభందించిన ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రధానంగా రుతు క్రమం ఆగిపోయిన మహిళలకు అండాశయ, గర్భాశయ క్యాన్సర్లు సోకే ప్రమాదం ఉందని చెబుతూ వారు తప్పని సరిగా ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ జివివి ప్రసాద్ రెడ్డి, ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ హరిత, యూనిట్ హెడ్ బాలరాజు మాట్లాడుతూ.. 'ఎండ్–ఓచెక్' కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం జననేంద్రియ క్యాన్సర్ల లక్షణాలను ముందుగానే గుర్తించి వారికి సరైన చికిత్స అందించి ఆరోగ్య వంతులుగా మార్చడమే అన్నారు. భారతదేశ వ్యాప్తంగా అపోలో సంస్థ 400 మందికి పైగా అంకాలజిస్టులు హై – ఎండ్ ప్రొఫెషనల్ అంకాలజీ థెరపీని పర్యవేక్షిస్తారన్నారు. అపోలో హాస్పిటల్స్‌లో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అన్నీ రకాల క్యాన్సర్లకు వైద్య చికిత్సను అందిస్తున్నామని చెప్పారు. భారతదేశంలో ఉన్న అపోలో హాస్పిటల్స్‌కి వివిధ రకాల క్యాన్సర్ వ్యాధి చికిత్సలకు 147 దేశాల నుండి ప్రజలు వస్తున్నారని, వారందరికీ మెరుగైన చికిత్సను అందించడంతో అపోలో సంస్థ విజయం సాధించిందని వెల్లడించారు. 'ఎండ్ – ఓ చెక్ కార్యక్రమం ద్వారా మహిళల జననేంద్రియ క్యాన్సర్లపై అవగాహన కల్పించడం, స్క్రీనింగ్ పరీక్షలను ప్రోత్సహించడం, సరైన చికిత్స అందించి మహిళా లోకానికి అపోలో సంస్థ అండగా నిలవడమే లక్ష్యమని నెల్లూరు అపోలో వైద్యులు వెల్లడించారు.

## కమిటీ ఛైర్మన్‌ను కలిసిన చల్లా



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వెనుకబడిన వర్గాల కమిటీ ఛైర్మన్, శాసనమండలి సభా వ్యవహారాల కమిటీ సభ్యులు అయినా బీద రవిచంద్రను బుధవారం జిల్లా తెలుగుదేశం కార్యనిర్వహక కార్యదర్శి చల్ల వెంకటేశ్వర్లు యాదవ్ రవిచంద్ర స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా పూలమాలలతో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు.

## పసుపులేటి వెంకట రమణయ్యకు నివాళి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం చెంచులక్ష్మిపురం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త రాజకీయ నాయకుడు పసుపులేటి సుధాకర్ సోదరుడు పసుపులేటి వెంకట రమణయ్య ఉత్తర క్రియల కార్యక్రమం బుధవారం వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని వెంకట రమణయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, చిలకపాటి వెంకటేశ్వర్లు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగపట్ల వెంగయ్యకు మాతృవియోగం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల ఎస్సీ సెల్ కన్వీనర్ గంగపట్ల వెంగయ్య తల్లి మాజీ సర్పంచ్ గంగ పట్ల పిచ్చమ్మ(95) మృతి చెందారు. చనిపోయిన విషయాన్ని తెలుసుకొని జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ వింజమూర్ టౌన్ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి మాజీ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆరికొండ శ్రీనివాసులు నందిగుంట నందలి వారి స్వగ్రామానికి వెళ్లి భౌతిక దేహాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భగవంతుడు వెంగయ్యకు ధైర్యాన్ని అందించాలని కోరుకున్నారు.

## కంభంపాడు సచివాలయం ఎంపీడీఓ సందర్శన

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం పడమటి ఖమ్మంపాడు గ్రామంలోని బుధవారం మండల ప్రజా అభివృద్ధి అధికారి ఐజాక్ ప్రవీణ్ సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. ఆగస్టు ఒకటో తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ సచివాలయ సిబ్బంది ఉదయం ఆరు నుంచి ప్రారంభించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. పీ4 పథకం విజయవంతంగా నిర్వహించడానికి మార్గదర్శ కుటుంబాలను సంప్రదించి పేద కుటుంబాలకి బయలు జరిగేలా విధంగా గ్రామంలో అవగాహన కల్పించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని ఎస్టీ కాలనీలో సిబ్బందితో కలిసి సందర్శించారు. ఎస్టీ కాలనీ ప్రజలతో మౌలిక వసతులపై చర్చించారు. హౌసింగ్, విద్యుత్ శాఖ అధికారులతో ఎస్టీ కాలనీ ప్రజల సమస్యల గురించి చర్చించారు. అర్హులైన ఎస్టి కులస్తులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని వెల్ఫేర్ అసిస్టెంట్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి ఎన్.పుల్లయ్య, గ్రామ రెవెన్యూ అధికారి, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ పర్యటనను అడ్డుకోలేరు : మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నేడు నెల్లూరులో జరగబోయే జగన్ పర్యటనను గూర్చి పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనను ఎంతమంది అడ్డంకులు సృష్టించినప్పటికీ కూడా సూర్యుని ముందు అరచేతిని పెట్టి ఆపాలని చూస్తే అది బూడిద అవుతుంది తెలిపారు. అలాగే వైసిపి నాయకులు కార్యకర్తలకు నోటీసులు ఇవ్వడం కూడా జగన్ పర్యటనను అడ్డుకోవడం అని అలాగే జగన్ పర్యటన రాష్ట్రం మొత్తం ఒక్కసారిగా భయాన్ని కల్పించిందని తెలిపారు. గత రెండు సార్లు పర్యటన ప్రభుత్వం ఆటంకపరిచినప్పటికీ కూడా ఈసారి నేడు నెల్లూరుకి రావడం ఖాయమని సుమారు ఈ కార్యక్రమానికి లక్ష మంది పైగా ప్రజలు హాజరవ్వడం ఖాయమని తెలిపారు. అలాగే కావలి పట్టణాన్ని కాపు కాస్తానని చెప్పుకుంటున్న ప్రస్తుత ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అన్యాయాలు, అక్రమాలు ప్రశ్నిస్తే కేసులు పెట్టడం ఇదే కాపు కాయడం అని ప్రశ్నించారు. అలాగే ఒక బుడము గుంటకు సంబంధించిన ఒక నాయకుడు అక్రమంగా గ్రాములనుండీ తోలుస్తూ అన్నిటికీ రారాజు కావ్య కృష్ణారెడ్డి అని తను కన్ను సన్నుల్లో ఈ అక్రమ గ్రావెల్లు అక్రమ తవ్వకాలు ఇవన్నీ జరుగుతున్నాయని కావలి కాపు కాస్తానని చెప్పే ఈ ఎమ్మెల్యే అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ నేడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన ప్రజలందరూ విజయవంతం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలిఅడుగులో ఎమ్మెల్యే కాకర్ల



**దుత్తలూరు/వింజమూరు, మేజర్‌న్యూస్ :** దుత్తలూరు మండలం బండకిందపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం దుత్తలూరు మండలం నాయకత్వంలో, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిల సారథ్యంలో బుధవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రతి గడపకు తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గత వైసిపి పాలనకు నేటి చంద్రన్న పాలనకు వ్యత్యాసాన్ని వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆగస్టు నెలలో అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాలో ఏడు వేల రూపాయలు జమ కానున్నట్లు తెలిపారు. అదే విధంగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిల్ యాక్టర్ రద్దు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, ఉచిత ఇసుక పాలసీ, అమలు చేస్తున్నామన్నారు. త్వరలో మిగిలిన పథకాలను కూడా అమలు పరుస్తామని తెలిపారు. సంక్షేమ పథకాలను అమలు పరుస్తూనే, అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తూ, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. కనుక ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని తెలిపారు. గ్రామంలోనికి చేరుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి మండలం, గ్రామ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. స్థానికుల వ్యక్తిగత సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటికి పరిష్కార మార్గాలను చూపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉండేలా గురువారెడ్డి, అన్నపురెడ్డి వెంగళరెడ్డి, చీకుర్తి రవీంద్రబాబు, చిదర్ల మల్లికార్జున, మందవ మధు, పావులూరు సుబ్బరాయుడు, కాకర్ల మధుసూదన్ రెడ్డి, మహేష్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ మోపూరు, ఆమంచర్లలో పొలం పిలుస్తుంది




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూరు, ఆమంచర్ల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు వ్యవసాయ అధికారి ఎస్.వి నాగమోహన్, సహాయ వ్యవసాయ సంచాలకులు బి.శ్రీదేవి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ.. పచ్చిరొట్ట విత్తనాలు మరియు వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు 50శాతం సబ్సిడీతో వచ్చినట్టు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులందరూ తప్పకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అలాగే మండల వ్యవసాయ అధికారి ఎస్.వి నాగమోహన్ మాట్లాడుతూ.. అక్కడక్కడ వరిలో నల్లి తెగులు ఆశించి ఉందని దీని నివారణకు లీటరుకు ఒక ఎంఎల్ ఒబెరాన్ గాని లీటర్కు రెండు ఎంఎల్లు ప్రోఫనోఫాస్ గాని చేసుకోవాలని తెలియజేసినారు రైతులకు పచ్చ రొట్ట విత్తనాలు సబ్సిడీలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నెల్లూరు రూరల్ మండల కన్వీనర్ ప్రముఖుల ప్రదీప్, కో క్లస్టర్ ఇన్చార్జ్ రాపూరు శేఖర్, ఆమంచర్ల గ్రామ నాయకులు, గ్రామ వీఏఏలు మౌనిక, వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువులు తగ్గించండి : ఏఓ



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** రైతుల తమ పొలాలలో జీలుగా, జనుము, పిల్లి పెసర లాంటి పచ్చిరొట్ట పంటలు సాగు చేయడం ద్వారా నేల సారన్ని కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.హిమామబిందు అన్నారు. మండలంలోని ఏటూరు నాగుల వెల్లటూరు, గ్రామాలలో బుధ వారం పొలం పిలుస్తున్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భూమి స్వభావాన్ని బట్టి అనుకూలమైన పంట సాగుకు ఎరువులు వినియోగించుకోవాలని సూచించారు. అదే విధంగా రసాయన ఎరువులు వాడకం తగ్గించి పచ్చిరొట్ట ఎరువులు వాడాలని తెలిపారు. పచ్చి రొట్ట ఎరువులు రైతులకు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఇమ్రాన్, శ్రీను, రైతుల పాల్గొన్నారు.

## శాంభవి మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజన్‌న్యూస్ :** కావలి పట్టణంలోని శ్రీ శ్రీ కలిగోళ్ళ శాంభవి అమ్మవారిని బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు పట్టణ నాయకులతో కలిసి పరిశీలించారు. అధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం కల్గోలమ్మ శాంభవి అమ్మవారి ప్రాంగణంలో శ్రావణమాసం సందర్భంగా ఆగస్టు 8వ తేదీన జరగబోయే సామూహిక శ్రీ వరలక్ష్మీ వ్రతం గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన స్రవంతి సినిమా థియేటర్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక అరుంధతి పాలెం రోడ్‌లో ఉన్న స్రవంతి సినిమా థియేటర్లో ఈరోజు ఉదయం థియేటర్లో ఆధునీకరించేందుకు పనులు జరుగుతుండగా ఉన్నట్టుండి అగ్ని ప్రమాదానికి గురైనది అనంతరం అక్కడ ఉన్న పరికరాములు, స్క్రీన్, సీట్లు పూర్తిగా కాలిపోయిన అనంతరం అగ్నిమాపక సిబ్బందికి తెలియడంతో హుటాహుటిన అగ్నిమా కేంద్రం రావడం అక్కడ మంటలను అదుపు చేయడం ఎందుకు ప్రయత్నం చేసినప్పటికీ కూడా పూర్తిగా కాలిపోయినవి అనంతరం కావలి ఒకటవ పట్టణ ఎస్ఐ సుమన్ వారి సిబ్బందితో వచ్చి అక్కడ పరిశీలించారు. అనంతరం విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రమాదానికి గురైన థియేటర్ను పరిశీలించారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగపరచుకోండి

### మల్లినేని వేణుగోపాల్ నాయుడు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సౌజన్యంతో నెల్లూరు రూరల్ మండలం ఆమంచర్ల గ్రామంలోని రైతు భరోసా కేంద్రం నందు మల్లినేని వేణుగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని ప్రారంభించిన గ్రామ ఉప సర్పంచ్ మల్లినేని వేణుగోపాల్ నాయుడు మాట్లాడుతూ.. నేటి ఆధునిక జీవన విధానంలోకంటి వ్యాధుల పట్ల అవగాహన లోపించిందని, చిన్నపిల్లలు స్మార్ట్ ఫోన్లకు బానిసలు అవుతూ కంటి వ్యాధులు కొని తెచ్చుకుంటున్నారని, అలాగే యువతీ, యువకులు సెల్ ఫోన్లు, టీవీలకు అలవాటు పడి కంటి వ్యాధుల బారిన పడుతున్నారని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు 50 సంవత్సరాలు పైబడిన వారు కంటి సమస్యతో బాధపడుతున్నారని, ఇలాంటి వారి పట్ల ఉచిత కంటి వైద్య సేవలు అందించడానికి స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ సహకారంతో ఈరోజు 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, అందులో 20 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించి వారిని స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్‌కి తరలించి కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మందులు అవసరమైన వారికి ఉచితంగా మందులని పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌పి జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, దేవరకొండ శ్రీనివాసులు, వేగూరు హనుమంతరావు, స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ మేనేజర్ కే.రాంబాబు, టెక్నీషియన్ డి.నాగేశ్వరి, సిహెచ్ వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమంచర్ల గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలంలోని ఆమంచర్ల గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ సమస్యలు లేని నియోజకవర్గంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో రెవెన్యూ సమస్యలకు పరిష్కార మార్గం చూపడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రజలు ఏవైనా సమస్యలకు ఈ రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో అధికారులకు తెలియజేస్తే వెంటనే పరిష్కార మార్గం ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, నెల్లూరు రూరల్ మండల ఇన్‌చార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ జలదంకి సుధాకర్, గ్రామ ఉపసర్పంచ్ మల్లినేని వేణు నాయుడు, జడ్పీ కో- ఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు నాయుడు, చిరంజీవి నాయుడు, వాకా వెంకటేశ్వర్లు, గుడి రఘురామయ్య, కూకటి పుట్టయ్య, డిప్యూటీ తహసీల్దార్ నాజర్, మండల సర్వేయర్ రామ్ కుమార్, ఆర్ఐశివ, వీఆర్వో రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పర్యటనకు రావద్దని నోటీసులు జారీ చేయడం దారుణం

- నేతలు ఎవరూ ఉండొద్దని ఆంక్షలు పెట్టడం
- హెలిప్యాడ్‌కు అడవిలో.. పోలీసులు అనుమతి ఇచ్చారు
- ఎమ్మెల్సీ పర్వత రెడ్డి, సతీష్ రెడ్డి విమర్శ




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జగన్ పర్యటనను కూటమి ప్రభుత్వం అనేక రకాల ఆంక్షలు విధించి జగన్ పర్యటనకు వెళ్ళ వద్దని 2000 మంది వైసిపి నాయకులు, కార్యకర్తలకు పోలీసులు నోటీసులు ఇవ్వడం దారుణమని ఎమ్మెల్సీ, జిల్లా వైసీపీ వర్కింగ్ అధ్యక్షుడు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ తో నేతలు ఎవ్వరూ ఉండొద్దని ఆంక్షలు పెడుతున్నారని చెప్పారు. జగన్ పర్యటనకు వెళ్లవద్దని అర్ధరాత్రి ఒక మహిళని చూడకుండా నోటీసులు ఇవ్వడం ఎంతో దారుణంగా ఉందన్నారు. గతంలో ఇలాంటి ఆంక్షలు ఎప్పుడు చూడలేదని చెప్పారు. రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. పోలీసులు వింత ఆంక్షలు పెట్టడం వల్ల జగన్ పర్యటన రెండు సార్లు వాయిదా పడిందని తెలిపారు. ప్రశాంతమైన నెల్లూరు జిల్లాలో కూటమి ప్రభుత్వం అరాచకాలు చేస్తుందని పేర్కొన్నారు. పేలుడు పదార్థాలను వినియోగించారాని, దళితులను బెదిరించారాని కాకాణి మీద నాన్ బెయిలబుల్ కేసు పెట్టారని చెప్పారు. రోడ్డు ప్రమాదం జరిగితే జగన్ మీద కూడా కేసు పెట్టారని, మాజీ మంత్రి రోజా మీద ఎమ్మెల్యే భాను ప్రకాష్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.- పొదిలిలో జగన్ మీదకు రౌడి మూకల్ని పంపారని, హిందూపూరంలో నియోజకవర్గంలో హెల్త్ వర్కర్‌పై టీడీపీ నేత చేసిన లైంగిక వేధింపులు గురించి టీడీపీ నేతలు ఎందుకు స్పందించడం లేదని కోరారు. నోటీసులు ఇచ్చిన జగన్ కోసం వస్తామని వైసీపీ కార్యకర్తలే చెబుతున్నారు. జగన్ జిల్లాకి వస్తుంటే టీడీపీ నేతలు భయపడుతున్నారు. ఈ సమావేశంలో వైసిపి మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ కుమార్ రెడ్డి, నేదురు మల్లి రామ్ కుమార్‌రెడ్డి, ఆనం విజయ్ కుమార్ రెడ్డి, వెంకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ పథకాలపై అవగాహన పెంచాలి : సామాజికవేత్త మాలకొండరెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో గిరిజనులు ప్రభుత్వ గిరిజన సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకొని అభ్యున్నతి చెందాలని మాజీ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా సంచార వృత్తి చేసుకుంటూ నిరుపేదలుగా జీవిస్తూ అభివృద్ధికి దూరంగా జీవిస్తున్న గిరిజనులు వారి బిడ్డలకు విద్యాబుద్ధులు నేర్పించి వారు నివసిస్తున్న కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించి ప్రతి గిరిజన కాలనీకి సామాజిక భవనాన్ని నిర్మించడానికి ప్రభుత్వాలు ప్రజా ప్రతినిధులు అధికారులు నిరంతరం కృషి చేయాలని కోరారు. భారత రాజ్యాంగం నిర్మాతలు కలలు కన్నా సమాజం కొరకు అప్పట్లో భారతరత్న బిఆర్ అంబేద్కర్, ఐఏఎస్ అధికారి ఎస్సార్ శంకరు నెల్లూరు చెందిన గిరిజనుల కంటి వెలుగు వెన్నెల కంటి రాఘవయ్యలాంటి మహానుభావులు సమాజంలో గిరిజనులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని వారు జీవితాంతం కృషి చేశారు. అలాగే పౌర సంస్థలు గిరిజనులను చైతన్య పరిచి చట్టసభల్లో ప్రాతినిధ్యాన్ని పెంచి నాయ కత్వాన్ని కూడా పెంచాలని కోరారు అలాగే గిరిజనులకు లోక్ అదాలత్ ద్వారాఉచిత న్యాయం, న్యాయ సహాయం కూడా న్యాయమూర్తులు అందిస్తారని తెలిపారు.

## తుమ్మలపెంట సబ్ స్టేషన్ పవర్ పాయింట్ దగ్ధం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో రూరల్ మండలంలో ఇటీవల నూతనంగా ప్రారంభించబడిన సబ్ స్టేషన్‌లో ఉన్న పవర్ పాయింట్ మంగళవారం రాత్రి సమయంలో పూర్తిగా కాలిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న నెల్లూరు సెక్షన్ ఇంజనీర్ కావలి డివిజనల్ ఇంజనీర్ చుట్టుపక్కల ప్రాంతాల విద్యుత్ అధికారులు ఆ ప్రాంతాల్ని పరిశీలించారు. ఎందువలన ఈ ప్రమాదం జరిగిందని ఆరా తీస్తున్నారు. కొందరు అధికారుల నిర్లక్ష్యం మా.. లేక పవర్ పాయింట్ దగ్గర ఏమైనా లీకేజీ ఉందా.. అనే విషయాలపై ఉన్నత అధికారులు ఆరా తీస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ సుమారు కోటి రూపాయలకు పైగా విద్యుత్ శాఖ నష్టం జరిగి ఉండవచ్చునని అధికారులు అంచనా, ఈ విషయంపై ఉన్నతాధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం.

## బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా పముజుల సురేష్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలం సౌత్ మోపూర్ గ్రామానికి చెందిన పముజుల సురేష్‌ని భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా కార్యవర్గ సభ్యుడుగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా నాయకులు, నియోజకవర్గస్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి

**కావలి, మేజన్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం సర్వేపాలెం పంచాయితీ మాతినివారిపాలెంలో కోర తిరుపతి వారి కుమారుని వివాహాన్ని సందర్భంగా కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమనికి హాజరైన కావలి నియోజకవర్గం వైయస్సార్సీపీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కౌన్సిల్ సమావేశంలో 247.4లక్షల పనులకు ఆమోదం

- వాదోపవాదాలు, విమర్శలు, ప్రశ్నలవర్షం
- అన్నింటికి చట్టబద్ధత అన్న కమీషనర్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిల్‌సమావేశంలో 247.4లక్షల రూపాయల వివిధ అభివృద్ధిపనులు, మరమ్మత్తులు, కొనుగోళ్ళు తదితర కార్యక్రమాలకు ఆమోదం పొందారు. బుధవారం స్థానిక ఎంజిఆర్ మున్సిపల్ సమావేశమందిరంలో కమీషనర్ సి.గంగా ప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ అధ్యక్షతన కౌన్సిల్‌సమావేశం నిర్వహించారు. 60అంశాలతో కూడిన అజెండాను చైర్‌పర్సన్ అనుమతితో మున్సిపల్ ఆర్‌ఒ షేక్ షాజహాన్ అజెండా అంశాలను చదివి విన్పించారు. ప్రారంభంలోనే వైసిపి కౌన్సిలర్ చెరుకూరు కామాక్షయ్య సమావేశమందిరం పేరుగల బోర్డుపై మూతవేసిన విషయం లేవనెత్తగా తెలుగుదేశం పక్ష కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి అడ్డుతగిలి సమాధానమివ్వగా ఇరువురి మధ్య వాగ్వివాదంతో సమావేశం ప్రారంభమైంది. చైర్‌పర్సన్, కమీషనర్ సర్దిచెప్పగా శాంతించారు. అనంతరం అజెండాలోని అభివృద్ధిపనులు, కార్మికులకు దుస్తులు, చెప్పులు, అవసరమైన బ్లీచింగ్ కొనుగోలు, గతంలో చేసిన పనులకు బిల్లుల చెల్లింపు, బోర్ల ఏర్పాటు, బోర్లకు మరమ్మత్తులు, వివిధ మెటీరియల్ కొనుగోలు తదితరాల అంశాలను చదివి విన్పిస్తుండగా తెలుగుదేశం కౌన్సిలర్ అన్ని అంశాలను గురించి చర్చించి వివరాలు అడిగారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు అభివృద్ధికాముకులని, తప్పిదాలులేకుండా పాలనసాగాలనే నేతలని, ప్రజాధనం దుర్వినియోగమైతే సహించేవారు కాదని పేర్కొంటూ వివిధ రకాల నిధుల వినియోగంపై సందేహాలు వెలిబుచ్చారు. అన్నింటికి తగిన రికార్డులు, ఆధారాలు ఉన్నాయా అని అడిగారు. గతంలో చేసిన పనులు జరిగాయా లేదా అని విషయమై అన్నిపక్షాలతో ఒక కమిటీ వేసి విచారించాలని ఆయన కోరారు.



కొన్ని పనులు జరిగాక కౌన్సిల్ దృష్టికి తేవడం ప్రజాప్రతినిధులుగా తమకు అబ్బందికరమన్నారు. తమకు సమాచారం లేకుండా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని గౌస్‌బాషా పేర్కొన్నారు. లిఫ్ట్ ఏర్పాటుకు అంతపెద్దమొత్తం ఎందుకు వెచ్చించారు, తమకు సమాచారం లేదే అని వైసిపి కౌన్సిలర్ తిరుపతమ్మ మాట్లాడగానే టిడిపిపక్ష కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి గద్గదస్వరంతో మాట్లాడుతూ గతంలో గౌతంరెడ్డి విగ్రహానికి మున్సిపల్ నిధులు వెచ్చించడం సరికాదని తాను కౌన్సిల్‌లో గగ్గోలు పెడితే అప్పుడు నోరువిప్పకుండా నేడు మాట్లాడుతున్నావా అని వాగ్వివాదానికి దిగారు. పలు ప్రజా సమస్యలున్నాయని, వాటిని నమోదుచేసుకొని ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరించాలని గౌస్‌బాషా కోరారు. మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్ బోర్లు, ఇతర పనుల విషయమై వివరాలడిగారు. కొన్ని సమస్యలను కూడా ఆయన సభ దృష్టికి తెచ్చారు. తిరుపతమ్మ సూపర్‌సిక్స్ అంశాలను ప్రస్థావించడంతో సూరా భాస్కరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలుచేస్తున్న సంక్షేమపథకాలను, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేస్తున్న అభివృద్ధి, పెన్షన్‌పెంపు, ఉచిత గ్యాస్‌సిలిండర్లు, తల్లికివందనం, ఆగస్టు2న అన్నదాతసుఖీభవ, వఛఃఆగస్టు15న మహిళలకు ఉచితబస్‌సౌకర్యం గురించి ప్రసంగించి ఇవన్నీ కంటికి కానరావడంలేదా అని ప్రశ్నించారు. మార్కెట్లు, షాపింగ్‌కాంప్లెక్స్‌లు, బస్టాండు వద్ద గదుల అద్దె బకాయిల వసూళ్ళు, అద్దె పెంపు అంశాలను అజెండాలో చేర్చగా కౌన్సిలర్లు సూరా, తిరుపతమ్మ, గౌస్, నౌషాద్‌బేగమ్, దిల్షాద్‌బేగమ్, కోప్షన్ రమాదేవి తదితరులు పలు ప్రశ్నలు సంధించారు. కొన్ని గదులు ఎందుకు కేటాయించలేదు, కొన్ని ఎందుకు మూతవేశారు, అద్దె పెద్దగా బకాయిలెందుకు అని అడిగారు. రమాదేవి ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి,సంక్షేమం, మున్సిపాలిటీలో కొన్ని ప్రజాసమస్యల గురించి ప్రసంగించారు. ఇది కౌన్సిల్ సమావేశమని, అజెండాలోని అంశాలు మాత్రమే మాట్లాడాలన్నారు. మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్ అందరి ప్రశ్నలకు సుదీర్ఘంగా సమాధానాలిచ్చారు. అన్ని నిర్ణయాలు చట్టబద్ధంగా, నియమనిబంధనల ప్రకారమే చేస్తున్నామని, ఎవరికీ ఎలాంటి సందేహాలున్నా అందుకుతగిన రికార్డులు చూపుతామని, ప్రజాసమస్యల పరిష్కారానికి, ప్రజారోగ్యపరిరక్షణకు, మున్సిపల్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈసమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ సర్దార్,కౌన్సిలర్లు షేక్ గౌస్‌బాషా, దగ్గుమాటి శివకోటరెడ్డి, మొలబంటి రాజశేఖర్, పొడమేకల పెంచలయ్యయాదవ్, గంధళ్ళ వేణు, టి.తిరుపతమ్మ, గుడి సంధ్య, సూరా భాస్కరరెడ్డి, నోటి విజయజ్యోతి, కోడూరు కౌసల్యమ్మ, మహబూబ్‌బాషా, సయ్యద్ నౌషాద్‌బేగమ్, దిల్షాద్‌బేగమ్, కోప్షన్ రమాదేవి, మున్సిపల్ ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలదాహార్తి తీర్చేందుకు సుజలవాటర్‌ప్లాంట్ : డాక్టర్ పోకల

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజల దాహార్తిని తీర్చాలన్నలక్ష్యంగా ఎన్టీయార్ సుజలవాటర్‌ప్లాంటును ఏర్పాటుకు కృషిచేశామని నెల్లూరు డెల్టా హాస్పిటల్ ఎం.డి, ప్రముఖ పల్మనాలజిస్ట్, టిడిపి క్లస్టర్ నాయకుడు డాక్టర్ పోకల రవి పేర్కొన్నారు. బుధవారం నెల్లూరులోని 45వడివిజన్ జేమ్స్‌గార్డెన్‌లో ఎన్టీయార్ సుజలవాటర్‌ప్లాంటు నిర్మాణానికి ఆయన భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన ప్రజలకు అందుబాటులో త్రాగునీరు ఉండాలని, పరిశుద్ధమైన నీటిని అందించాలన్న లక్ష్యంగా ఈ ప్లాంటును ఏర్పాటుచేస్తున్నామన్నారు. ప్రజలకు నామమాత్రంగా 20లీటర్ల నీటిని కేవలం 2రూపాయలకే అందించనున్నామన్నారు. ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందుబాటులో ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు, మున్సిపల్ శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ లక్ష్యమని డాక్టర్ రవి పేర్కొన్నారు. మంత్రి నారాయణ ఆశీర్వాదంతోనే ఈ వాటర్‌ప్లాంటును ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈప్రాంత ప్రజలకు ఆరోగ్యవంతమైన పరిశుద్ధజలాలను అందించేందుకు ఈ ప్లాంటు ఏర్పాటు



చేస్తున్నామని, ఎంతో సంతృప్తిగా ఉందని డాక్టర్ రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రసాద్‌నాయుడు, కృష్ణారావు, జెడ్ శ్రీనివాసులు, సురేంద్ర, వంశీ, బిజెపి నాయకులు ఇండ్ల రాఘవేంద్రరావు, జనసేన నాయకులు బెల్లంసుధామాధవ్, స్థానికులు నాగేంద్ర, రాజా, మధుసూధన్, భార్గవ్, చందు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మెగాజాబ్‌మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి : టీడీపీ నేతలు









**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆగస్టు 1, 2వ తేదీల్లో నిర్వహించనున్న మెగాజాబ్‌మేళాను నియోజకవర్గంలోని నిరుద్యోగయువత సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు పట్టణ, మండల తెలుగుదేశం అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, సుంకర పెంచలచౌదరి, సంగం మండల టిడిపి అధ్యక్షుడు బాణా శ్రీనివాసులురెడ్డిలు వేర్వేరు ప్రకటనల్లో కోరారు. ఆత్మకూరులోని ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజీలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, రాష్ట్రప్రభుత్వ సలహాదారు, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డిల సహకారంతో పెద్దఎత్తున జాబ్‌మేళా నిర్వహించేలా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక శ్రద్ధతో పట్టుదలగా నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. 70ప్రముఖ కంపెనీలు రానున్నాయని, దాదాపు 3వేల మందికిపైగా ఉద్యోగావకాశాలు లభించేలా రామనారాయణరెడ్డి ప్రత్యేకంగా కృషిచేస్తున్నారని, వారంరోజులుగా నిరంతరం ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారని వారు తెలిపారు. టెన్త్, ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బిటెక్ తదితర కోర్సులు చదివిన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆన్‌లైన్‌ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని వారు కోరారు. ఈమేళా నిర్వాహకులు, పాల్గొనేవారు అధికారులు, సిబ్బంది, వాలెంటీర్లు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులందరికీ మంత్రి ఆనం రవాణా, భోజన, బసవసతులు ఏర్పాటు చేశారని, ఏమాత్రం ఇబ్బందిలేకుండా మేళా నిర్వహించాలని, అధికంగా యువత ఉద్యోగాలు పొందాలన్న సంకల్పంతో మంత్రి యత్నిస్తున్నారని, ఈ అవకాశాన్ని ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. హాజరయ్యేవారు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, జెరాక్స్‌ప్రతులతో రావాలని, ఎంపికైన వారికి అక్కడికక్కడే నియామకపత్రాలు అందజేస్తారని చంద్రారెడ్డి, చౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, బాణా శ్రీనివాసులురెడ్డిలు పేర్కొన్నారు.

## రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు

**పొదలకూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులకు 50శాతం రాయితీతో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్ పేర్కొన్నారు.



పొదలకూరు రైతు సేవాకేంద్రం-3 నందు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి మండల టిడిపి అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మస్తాన్ బాబు మాట్లాడు తూ.. 10 కేజీలు జీలుగలు రూ.1230లు, జనుములు రూ.1090లు, పిల్లిపెసరలు రూ.1440లు చొప్పున 50శాతం రాయితీతో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు బొద్దులూరి మల్లికార్జున నాయుడు, టీడీపీ రైతు నాయకులు కోవూరు వెంకటేశ్వర్లు నాయుడు, టీడీపీ నాయకులు నెట్టం పెంచల నాయుడు, విశ్వరూపాచారి, పెంచల నాయుడు, అలు పూరి శ్రీనివాసులు, రైతులు వంశీ, దయాకర్, వ్యవసాయ విస్తరణాధికారి బి.రాజామోహన్ రెడ్డి, వీఏఏ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## షేక్ ఫారుక్ కుటుంబానికి తెలుగుదేశం అండ

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన షేక్ ఫారుక్ కుటుంబానికి తెలుగు దేశం పార్టీ అండదండలు లభించాయి. వివరాల్లోనికి వెళ్తే వింజమూరు మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన, షేక్ ఖాదర్ బాషా, వహీదా దంపతుల కుమారుడు షేక్ పారుక్ మంగళవారం ఇంటి వద్దనే విద్యుత్ షాక్ కు గురై తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. టిడిపి కుటుంబ సభ్యుడైనందున ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మండల నాయకత్వానికి కుటుంబాన్ని పరామర్శించాలని వారికి అండగా నిలవాలని ఆదేశాలు ఇచ్చారు. మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు మృతుని కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్థివ దేహానికి నివాళులర్పించారు. తెలుగుదేశం సభ్యత్వం ఉన్నందున, ఇన్సూరెన్స్ అందించేందుకు తగిన ఏర్పాట్లను చేశారు. కుటుంబానికి అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంచాల శ్రీనివాసులు నాయుడు, ఎన్‌కే ఖాజావలి, పాములపాటి మాల్యాద్రి, ఉపాధ్యక్షులు ఆనంద రమణయ్య, కోడూరు నాగిరెడ్డి, చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, చల్లా శ్రీనివాసులు యాదవ్, చావా మహేంద్ర, మహేష్, శ్రీనివాసులు రెడ్డి, ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.

# ఆత్మకూరును జిల్లాచేయాలి



- మండలాన్ని రూరల్‌గా మార్చాలి
- వీర్లగుడిపాడు మండలం మార్చాలి
- మంత్రుల ఉపసంఘం పరిశీలించాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ కేంద్రంగా, డివిజన్ కేంద్రంగా ఉన్న ఆత్మకూరును జిల్లాకేంద్రంగా మార్చాలని, ఆత్మకూరు మండలాన్ని రూరల్ మండలంగా మార్చాలని, సంగంమండలంలోని వీర్లగుడిపాడు గ్రామాన్ని సమీపంలో ఉన్న ఆత్మకూరు మండలానికి మార్చాలని ఈప్రాంత ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు కోరుతున్నారు. అనాదిగా ఈకోర్కెలు ఉన్నా ఇటీవల జిల్లా, మండల మార్పుల పరిశీలనకు మంత్రివర్గ ఉప సంఘాన్ని ప్రభుత్వం నియమించడంతో వారు పరిశీలించేలా వారికి ఒక వినతిపత్రం అందించేలా యోచిస్తున్నారు. ఇప్పటికే ఆత్మకూరు డివిజన్ కేంద్రంగా, నియోజకవర్గ కేంద్రంగా, నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై ఉంది. జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఉంది. ఆర్డీవో, డిఎస్‌పి, వివిధ శాఖల డివిజన్ కార్యాలయాలతో ఉంది. సమీపంలో పెన్నానది ఉంది. అవసరమైన స్థలాల అవకాశం ఉంది. శ్రీకాళహస్తి-నడికుడి రైలుమార్గం ఆత్మకూరుమీదుగా రానుంది. రెండు జాతీయ రహదారులున్నాయి. అన్ని వసతులు, వనరులు ఉన్న ఆత్మకూరును జిల్లా కేంద్రంగా మార్చితే రెండు నియోజకవర్గాలకు అత్యంత అనుకూలంగా ఉంటుంది. మంత్రివర్గ ఉపసంఘ ప్రతినిధులు ఇక్కడి ప్రజల చిరకాల వాంఛగా ఉన్న ఆత్మకూరును జిల్లాగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గతంలో జిల్లాలు నూతనంగా ఏర్పాటు చేసిన సమయంలో పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రం అనగా నేడు ఈనిబంధనలు సడలించినందున ఆత్మకూరును పరిశీలించాలని కోరుతున్నారు. కాగా ఆత్మకూరు మండలం గతంలో పట్టణంతోసహా 24పంచాయతీలతో ఉండేది. ఆత్మకూరును మున్సిపాలిటీగా మార్చినందున మిగతా 21పంచాయతీల మండలాన్ని ఆత్మకూరు రూరల్ మండలంగా నామకరణం చేయాలని, ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు రూరల్ మండలంగా ఉంటే అందరికి సౌలభ్యంగా ఉంటుందని భావిస్తున్నారు. కాగా ఆత్మకూరుకు కేవలం 3కిలోమీటర్లలో ఉన్న వీర్లగుడిపాడు గ్రామం ప్రస్తుతం దూరంగా ఉన్న సంగం మండలంలో ఉంది. వారు మండల కేంద్రానికి వెళ్ళాలంటే ఆత్మకూరుమీదుగా 32కిలోమీటర్లదూరం ప్రయాణించి వెళ్ళడం అత్యంత అసౌకర్యంగా ఉంటోంది. ఆగ్రామస్థులు వ్యవసాయ, ఇతరత్రా వ్యాపారలావాదేవీలు ఆత్మకూరులోనే కొనసాగిస్తుంటారు. కానీ మండలకేంద్రానికి మాత్రం ఇబ్బందిపడుతూ వెళుతుంటారు. అందువలన వీర్లగుడిపాడు గ్రామాన్ని ఆత్మకూరు మండలంలో చేర్చితే ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ఈమార్పుల గురించి మంత్రివర్గ ఉపసంఘ ప్రతినిధులు పరిశీలించాలని సర్వత్రా కోరుతున్నారు.

## సరికొత్త గెటప్‌లో సమావేశానికి కౌన్సిలర్ సూరా



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో అన్ని అంశాలను ఎత్తిచూపుతూ స్వపక్షంలో కూడా విపక్షనేతగా పేరుగాంచిన కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి బుధవారం జరిగిన ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి సరికొత్త గెటప్‌లో వచ్చి అందరినీ ఆకర్షించారు. ఆయన గతంలో వైసిపి తరఫున కౌన్సిలర్‌గా ఎన్నికకాగా కౌన్సిల్ సమావేశాల్లో ఆపార్టీ తప్పిదాలను ఎత్తిచూపుతూ విమర్శలు సంధిస్తుండేవారు. ఆయన ఏదేని సమస్యల పరిష్కారానికి ఆందోళనలు, ఉద్యమాలు కూడా దపాకొకరకంగా సరికొత్త వినూత్న విధానాలతో చేసేవారు. ఈదఫా ఆయన తెలుగుదేశం పక్ష కౌన్సిలర్‌గా ఉన్నారు. ఆయన ధోవతి, లాల్చీ, కండువాలు ధరించి సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, సాధిస్తున్న అభివృద్ధిని గురించి సుదీర్ఘంగా వివరించి అటు గెటప్, ఇటు స్పీచ్‌లతో అందరినీ ఆకట్టుకున్నారు.

## అన్నదాతసుఖీభవకు అర్హతపొందేలా చర్యలు తీసుకోవాలి : ఏఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రైతులు అన్నదాతసుఖీభవ పథకంద్వారా అర్హులై వివిధ కారణాలతో పెండింగ్ ఉంటే వెంటనే సరిచేసుకోవాలని ఆత్మకూరు మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు కోరారు. ఆయన ఆధ్వర్యంలో బుధవారం ఆత్మకూరు మండలంలోని అప్పారావుపాళెం, బట్టేపాడు గ్రామాల్లో పొలంపిలుస్తోందికార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సుల్లో కిషోర్‌బాబు మాట్లాడుతూ అర్హులైన రైతులు కొందరు ఆధార్ మరియు ఎన్‌పిసిఐ లింక్, ఆబ్యాంక్‌ఖాతాకు లింక్ కానందున అనర్హులు, ఇన్‌యాక్టివ్ జాబితాలో ఉన్నారన్నారు. అలాంటి రైతులు 210 మంది మండలంలో ఉన్నందున అనర్హులుగా అయ్యే పరిస్థితి ఉందన్నారు. వెంటనే సంబంధిత బ్యాంకులో ఎన్‌పి సిఐ లింక్ చేయించుకోవడం లేదా సమీప పోస్టాఫీస్‌లో ఖాతా ప్రారంభించడం చేసుకోవాలన్నారు. అలాచేస్తే లబ్ధిపొందే అవకాశం ఉందన్నారు. ఇన్‌యాక్టివ్ జాబితాలు సమీపంలోని రైతుసేవాకేంద్రాల్లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం వరిసాగు చేసిన పొలాలను ఆయన రైతులతో కలిసి క్షేత్రపరిశీలన గావించారు. ఎరువుల వినియోగం, సస్యరక్షణ గురించి వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. పంటకు తగు మోతాదులోనే ఎరువులను వినియోగించాలని ఆయన సూచించారు. యూరియా కొరతలేకుండేలా చర్యలు తీసుకుంటున్నామని కూడాకిషోర్‌బాబు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో విఏఏలు సంధ్య, శ్రీహర్ష, విఆర్‌వో వెంకటేశ్వర్లు, అప్పారావుపాళెం, బట్టేపాడు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పర్యటనసందర్భంగా ఆత్మకూరులో ఆంక్షలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నెల్లూరు పర్యటన సందర్భంగా ఆత్మకూరులో పలు ఆంక్షలు విధిస్తున్నామని, ఈ పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు, ఇతరత్రా సంఘటనలు జరుగకుండేలా తాము జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు స్థానిక డిఎస్‌పి పర్యవేక్షణలో ఈ ఆంక్షలు విధిస్తున్నామన్నారు. జగన్మోహన్‌రెడ్డి పర్యటనకు జనసమీకరణ, ర్యాలీలు, సభలు నిషేధమని ఆయన పేర్కొన్నారు. జగన్మోహన్‌రెడ్డి నెల్లూరు పర్యటన సందర్భంగా ఆంక్షలు ఉన్నందున బలవంతపు జనసమీకరణ, ఉద్రేకభరిత నినాదాలు, ఫ్లెక్సీలు,ప్లకార్డులతో ప్రదర్శనలు, ప్రసంగాలకు అనుమతులు లేవని సిఐ గంగాధర్ పేర్కొన్నారు. ఆత్మకూరు సర్కిల్ ప్రాంతం నుండి జనాలను తరలించడం, వాహనాలతో ర్యాలీగా వెళ్ళడం తదితరాలను చేపట్టరాదని ఆయన సూచించారు. ఎవరైె ఈనిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గంగాధర్ హెచ్చరించారు.

## పీఎం జీవన జ్యోతి యోజనను సద్వినియోగం చేసుకోండి : ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకాన్ని ఖాతాదారులందరూ సద్విని యోగం చేసుకోవాలని పొదలకూరు ఎస్బిఐ చీఫ్ మేనేజర్ డి లక్ష్మీనరసింహులు కోరారు. బ్యాంక్ ఆవరణంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పీఎంజేజేవై పథకంలో ఏడాదికి రూ.436లు చెల్లించినట్లయితే వారికి రూ.2లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. అలాగే సాధారణ మరణం పొందిన వారికి కూడా ఈ పథకంలో రెండు లక్షలు బీమా సౌకర్యం ఉన్నట్లు వివరించారు. కాగా ప్రధానమంత్రి సురక్ష యోజన పథకంలో భాగంగా ఏడాదికి 20రూపాయలు చెల్లించినట్లయితే వారికి రెండు లక్షల వరకు ప్రమాద భీమా వర్తిస్తుందన్నారు. ఆయా భీమా పథకాలలో దరఖాస్తు చేసుకున్న వారి బ్యాంక్ ఖాతాల నుంచి ఏడాదికి రూ. 20లు, రూ.436లు చొప్పున కట్ చేసుకోవడం జరుగుతుందన్నారు. అనుకోకుండా అకస్మాత్తుగా ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఆ కుటుంబాలకు బీమా పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కాబట్టి ఎస్బిఐ ఖాతాదారులందరూ ఈ భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## రెండవరోజు ఐదుమండలాలకు స్వమిత్వ శిక్షణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మండలపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో రెండవరోజైన బుధవారం ఐదుమండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్వేయర్లకు శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక డిప్యుటీ ఎంపిడివో భువనేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వం 'స్వమిత్వ' కార్యక్రమం రూపొందించి గ్రామాల్లో ప్రజలు నివాసాలుండే అన్ని ఇళ్ళను సమగ్రంగా సర్వేచేయాలని నిర్ణయించడం, తొలిరోజు డివిజన్‌స్థాయిలో ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, చేజర్ల మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్‌అసిస్టెంట్లు, సర్వేయర్లకు శిక్షణనిచ్చారు. బుధవారం సంగం, కలువాయి, ఉదయగిరి, సీతారామపురం, మర్రిపాడు మండలాలకు చెందిన వారికి శిక్షణ ఇచ్చారు. డిప్యుటీ ఎంపిడివో భువనేశ్వరి ప్రసంగిస్తూ ప్రభుత్వం నివాసాలను సమగ్రంగా సర్వే నిర్వహించేలా నిర్ణయించి శిక్షణా కార్యక్రమం ఏర్పాటుచేశామన్నారు. శిక్షణ పొందినవారు ఆ నియమావళి ప్రకారం సర్వే నిర్వహించాలన్నారు. ఎలాంటి అశ్రద్ధ లేకుండా నిబంధనావళిప్రకారం సర్వే నిర్వహించి నివేదికలు రూపొందించాలని ఆమె సూచించారు. సర్వేలో, కొలతల విషయంలో ఎలాంటి తేడాలు లేకుండా చూడాలని కోరారు. స్క్రీన్‌లో చిత్రాలద్వారా శిక్షణ ఇచ్చారు. అధునాతన సాంకేతికవిధానంలో సర్వే నిర్వహించే విధానం గురించి కూడా శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సంగం, కలువాయి, ఉదయగిరి, సీతారామపురం, మర్రిపాడు మండలాలకు చెందిన డిప్యుటీ ఎంపిడివోలు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్‌అసిస్టెంట్లు, సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సాగరంలో నూతన ఖాజి పోస్ట్‌పై విచారణ

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, అనంతసాగరం తాసిల్దార్ జయవర్ధన్ సమక్షంలో నూతనఖాజి పోస్ట్ కొరకై విచారణ జరిగింది. ఈ సందర్భంగా నూతనఖాజి పోస్ట్ అభ్యర్థి తనీర్ అహ్మద్, నెల్లూరు ప్రాంతానికి చెందిన స్థానికేతర ఖాజి షేక్ అహ్మద్ ఈ ఇద్దరు వాదనలు అనంతసాగరం మసీదు ముతవల్లి, గ్రామ ముస్లిం పెద్దలు సమక్షంలో జరిగినది. అనంతసాగరం మండలం, ఏడు మండలాల, నెల్లూరు సిటీ గత 21 సంవత్సరాల నుండి ఒకే వ్యక్తి కొనసాగుతుండడంతో, స్థానిక మండలానికి, గ్రామానికి చెందిన అభ్యర్థి అర్హతలతో గవర్నమెంట్ ఖాజిగా తనను నియమించాలని, డిఎండబ్ల్యూ జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. అనంతసాగరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. స్థానిక అర్హత కలిగిన వ్యక్తిని నియమిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ, ముస్లిం సమాజానికి సమర్థవంతమైన సేవలంది స్తాదని అభిప్రాయమని తెలిపారు. ఇరు వాదనను విన్న జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, తహసిల్దార్ విచారణపై తుది నివేదికను కలెక్టర్‌కు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## ఎంఈఓ ఆధ్వర్యంలో ఎస్టీ విద్యార్థులు చేరిక

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని ఎస్టీ కాలనీలో రెండో రోజు బుధవారం ఎంఈఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి 6 మంది విద్యార్థులను అనంతసాగరం ఉన్నత పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి అనంతసాగరం ఎస్టీ కాలనీలో ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు విద్యార్థిని తల్లిదండ్రులు సుముకత వ్యక్తం చేశారు. ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషితో గురువారం ఆరు నుంచి పది విద్యార్థులు చెరునున్నారు.

# అభివృద్ధే ప్రధాన అజెండా : మేయర్ స్రవంతి




**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశం కార్పొరేషన్ కార్యాలయంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ కౌన్సిల్ సమావేశ మందిరంలో బుధవారం జరిగింది. మేయర్ స్రవంతి జయ వర్ధన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నగర పాలక సంస్థ అన్ని డివిజనుల కౌన్సిల్ సభ్యుల సమక్షంలో 111 మెయిన్ అజెండా, 6 సప్లి మెంటరీ అజెండా, 15 టేబుల్ అజెండాలుగా మొత్తం ప్రవేశపెట్టిన 132 తీర్మానాలను అజెండా గా ప్రకటించగా, అన్ని తీర్మానాలను కౌన్సిల్ సమక్షంలో ఆమోదించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల అజెండాలో నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో సిసి రోడ్లు, సిసి డ్రైన్ కాలువల నిర్మాణం, నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాలకు ప్రహరీ గోడల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ పనుల కోసం ప్రైవేట్ ట్రాక్టర్లు, హైడ్రాలిక్ ట్రిప్పర్లు, స్వీపింగ్ మిషన్ల ఏర్పాటు, డ్రైన్ కాలువల పూడికతీత పనులు, సిల్ట్ ఎత్తివేత పనులు, నగరవ్యాప్తంగా మొక్కలు నాటి పచ్చదనం పెంచడం, పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం, బారా షహీద్ దర్గాలో అభివృద్ధి పనులు, నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో పారిశుధ్య నిర్వహణకు నూతన వాహనాల కొనుగోలుకు, వీఆర్ మున్సిపల్ హై స్కూల్ బస్సుల కొనుగోలు, నిర్వహణ, గణేష్ ఘాట్ అభివృద్ధి పనులు, వాటి నిర్వహణ పనులు నిమిత్తం సుమారుగా 43 కోట్ల రూపాయల అభివృద్ధికి సంబంధించిన అజెండా అంశాలను నెల్లూరు నగర పాలక సంస్థ బడ్జెట్లో కేటాయించామని మేయర్ తెలిపారు. అదే విధంగా అమృత్ పథకం 2.0 అభివృద్ధి పనుల కోసం సుమారుగా 101 కోట్ల రూపాయలు కేంద్ర నిధులను కేటాయించామని ప్రకటించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు తమ డివిజన్ల పరిధిలో ప్రస్తావించిన వివిధ అంశాలను పరిష్కరించేందుకు కార్పొరేషన్ అధికారులు పూర్తి స్థాయిలో కృషి చేయాలని మేయర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, సయ్యద్ తహసీన్ ఇంతియాజ్, నగర పాలక సంస్థ అన్ని డివిజనుల కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కమిషనర్ వైఓ నందన్, నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9000483583**


## స్టూడియో అండ్ అకాడమీని ప్రారంభం

**కావలి, మేజన్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక టీచర్స్ కాలనీలో బుధవారం క్రైరా మేకప్ స్టూడియో అండ్ అకాడమీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ శిక్షణ అందించి పలువురికి ఉపాధి కలిగేలా చూడాలని కోరారు. అలాగే ప్రతి ఒక్కరికి అవకాశం ఉన్నంతవరకు శిక్షణలో పరిపూర్ణులై స్వయం ఉపాధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుంటుపల్లి రాజకుమార్, పి.శ్రీనివాసులు తిరువీధి ప్రసాద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మర్రిపాడు టీడీపీ నేతలతో మంత్రి ఆనం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ నివాసంలో బుధవారం ఆత్మకూరు ఏఎంసి చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ స్థానిక నాయకులతో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని ప్రస్తుత రాజకీయాల గురించి తాజా సమాచారం తెలుసుకున్నారు. కడప జిల్లాలోని బనగానపల్లి పర్యటనకు వెళ్లి తిరిగి నెల్లూరుకు వెళుతున్న తరుణంలో కాసేపు మర్రిపాడులో సేద తీరారు. ఈ తరుణంలో మంత్రి ఆనం ఉన్నట్లు తెలుసుకున్న కొంతమంది పొగాకు రైతులు అక్కడికి చేరుకొని తమకు గిట్టుబాటు ధర లభించలేదని ఆయన ముందు వాపోయారు. మంత్రి ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సయ్యద్ గౌస్‌బాషా ఎస్సీ సెల్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కె.వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జి.రవీంద్రనాథ్ రెడ్డి శాఖమూరి రాములు శాఖమూరి రత్తయ్య తెలుగు దేశం పార్టీ స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పర్యటన తీవ్ర ఉత్కంఠ

● అడుగడుగున పోలీస్ ఆంక్షలు ● జిల్లాలో 2వేల మందికి పోలీసులు నోటీసులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటనపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. పోలీసులు పెట్టిన ఆంక్షలుపై వైసీపీ నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. పర్యటనను అడ్డుకునేందుకే పోలీసులు కావాలనే ఆంక్షలు పెడుతున్నారంటూ వైసిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు వైసీపీ నాయకులకు నిబంధనలకు లోబడే పర్యటన జరగాలని ఆంక్షలు పెట్టారు. జన సమీకరణ చేస్తే చట్టపరమైన చర్యలు అంటూ హెచ్చరికలు వైసిపి ముఖ్య నాయకులకు జారీ చేశారు. అంతేకాకుండా నగరంలో వైసిపిలో ఉన్న ముఖ్య అనుబంధ సంస్థ నాయకులకు కూడా అనుమతి మేరకే నేతలు రావాలంటూ సూచనలు ఇలా పోలీసుల ఆంక్షల విధింపు పై వైసీపీ నేతల అభ్యంతరాలతో నెల్లూరు జిల్లా రాజకీయం జగన్ పర్యటనకు ముందే హీటెక్కుతోంది. ఈనెల 31న వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటన ఖరారు అయినప్పటి నుంచి వైసీపీ నేతల్లో ఒక్కటే టెన్షన్ మొదలైంది. పోలీసుల ఆంక్షలు ఛేదించి పర్యటనను ఎలా విజయవంతం చేయాలని దానిపై ఆలోచనలు మొదలయ్యాయి. ఇదే సందర్భంలో పోలీసులు పక్కాగా ఆంక్షలు పెడుతున్నారు. గీత దాటితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 31న జిల్లా పర్యటన ఖరారైంది. ఉదయం 10గంటలకి చెముదు గుంట సమీపంలో ఏర్పాటుచేసిన హెలిపాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి అర కిలో మీటర్ దూరంలో ఉన్న జిల్లా జైలుకు వెళ్తారు. ఆ సమయంలో హెలిపాడ్ వద్ద 15 వాహనాలకు, పదిమంది నేతలకే పోలీసులు అనుమతులు ఇచ్చారు. జిల్లా జైలు దగ్గరికి ముగ్గురికి అనుమతి ఇచ్చారు. కాకాణితో ములఖత్ అయిన తర్వాత నెల్లూరులో ఉండే కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్న నివాసానికి వెళ్తారు. ప్రసన్న కుమారెడ్డి నివాసానికి వెళ్లే సమయంలో జన సమీకరణ చేస్తే చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జ్ ఎస్పీ దామోదర్ హెచ్చరించారు. ప్ల కార్డులు, పోస్టర్‌లు ప్రదర్శించకూడదని 30యాక్ట్ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ప్రసన్న కుమార్ రెడ్డి నివాసం వద్ద కూడా కేవలం 100 మందికి మాత్రమే అనుమతి ఉంటుందని చెప్పుకొచ్చారు. 15 వాహనాలకి అనుమతి ఇచ్చిన నేపథ్యంలో వాహనాల డ్రైవర్ల ఆధార్ కార్డులు వారి వివరాలను తమకు అందించాలని పోలీసులు స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డికి జెడ్ ప్లస్ భద్రత ఉన్న నేపథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. పర్యటన సజావుగా సాగేందుకు అవసరమైన చెక్ పోస్ట్ సైతం ఏర్పాటు చేస్తామని ఇన్చార్జి దామోదర్ ప్రకటించారు. పోలీసులు పెట్టిన అంశాలపై వైసీపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజాధరణ కలిగిన నేతని కావాలనే పోలీసులు ఆంక్షలు పెడుతున్నారని మండిపడుతున్నారు. కేవలం 15 వాహనాలకు అనుమతి ఇవ్వడం హెలిప్యాడ్ వద్ద పదిమంది నేతలు మాత్రమే ఉండాలని సూచనలు చేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డిని చూసేందుకు వచ్చే అభిమానులను తాము ఆపలేమని వైసిపి నేతలు స్పష్టం చేస్తున్నారు. పర్యటనను అడుగడుగున అడ్డుకునేందుకే ఇలాంటి ఆంక్షలు పెడుతున్నారని గతంలో ఎన్నడూ ఇలాంటి చర్యలు చూడలేదని ఎమ్మెల్సీ పర్వత్రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటీసుల మీద నోటీసులు ఇస్తున్నారని నేతలను భయభ్రాంతులకు గురి చేసేందుకే ఇలాంటి చర్యలకు పోలీసులు దిగుతున్నారని ఆరోపించారు. జగన్ నెల్లూరు జిల్లా పర్యటన పోలీసులు వర్సెస్ వైసీపీ నేతలుగా మారింది. పొదిలి, బంగారుపాళ్యం, రెంటపాళ్ళ ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకే ఈ తరహా ఆంక్షలు విధిస్తున్నామని పోలీసులు చెబుతుండడం వైసిపి నేతలకు తీవ్ర ఆగ్రహాన్ని తెప్పిస్తున్నాయి. ఇప్పటికే జగన్ పర్యటన మూడుసార్లు వాయిదా పడిందని అందుకు పోలీసుల అడ్డంకులే కారణమని ఆరోపిస్తున్నారు. జన సమీకరణను తాము చేయడం లేదని జగన్ ను చూసేందుకు వచ్చే అభిమానులని తాము ఆపలేమని చెప్పుకొస్తున్నారు. మొత్తంగా జగన్ పర్యటన పోలీసులకు సవాల్‌గా మారగా వైసీపీ నేతలు టెన్షన్ పెంచుతుంది.

## పలువురికి పెళ్ళికానుకలు అందజేత



**కలిగిరి/వింజమూరు, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండలం వెలగపాడు గ్రామా చెందిన గడ్డం ప్రభుదాస్ దీనమ్మ దంపతుల కుమార్తె దివ్య, అదే గ్రామానికి చెందిన షేక్ రేష్మి వివాహాన్ని పురస్కరించుకొని, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పెళ్లి కానుకను, స్థానిక నాయకుల చేత అందజేయడం జరిగింది. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు, పెళ్ళికానుకను ట్రస్ట్ సభ్యులు అందజేసినట్లు నాయకులు తెలిపారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ, అభాగ్యులకు చేయూతనందిస్తూ, పెళ్లి కుమార్తెలకు పెళ్ళికానుకలు అందజేస్తూ, నియోజకవర్గ ప్రజల పట్ల ఆపద్బాంధవుడుగా ఎమ్మెల్యే నిలుస్తున్నారని నాయకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధువులు ఉన్నారు.

# 900 మంది పోలీసులతో వైయస్ జగన్‌కు పటిష్ట భద్రత ఏర్పాట్లు




## గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి గురువారం నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా ఆయనకు 900 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు నిర్వ హించినట్లు గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి తెలియజేశారు. ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు బుధవారం ఇన్‌చార్జ్ ఎస్పీ ఏఆర్ దామోదర్‌తో కలిసి పోలీసు అధికారులకు, సిబ్బందికి ఆయన పూర్తిస్థాయి బందోబస్త్ బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి పర్యటనలో భద్రతాపరంగా ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన తెలియ జేశారు. ట్రాఫిక్ నియంత్రణ, భద్రత పర్యవేక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక బృందాలను నియమించామని, పర్యటనలో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిరంతర నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి పర్యటన సజావుగా సాగేందుకు ప్రజల సహకారం అత్యంత అవసరమని, భద్రత అధికారులకు సహకరించాలని వారూ కోరారు. అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు పోలీస్ సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించారు. పర్యటనలో వీవీఐపి కాన్వాయి లు, కంటిన్ జెంట్ ప్లాన్‌తో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి, ముఖ్యంగా ట్రాఫిక్‌తోపాటు అన్ని సెక్టార్లు, రూట్ బందోబస్తులు పటిష్టం చేయడం జరిగిందని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పూర్తి అవగాహన కలిగి డ్యూటీ ప్రదేశాలలో విధులు నిర్వహించాలని, రూట్ బందోబస్తు లో ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా చూడాలని ఆయన సూచించారు. వ్యతి రేక దిశలో వాహనాల కదలికలు పూర్తిస్థాయిగా నిరోధించాలని, హెలి



ప్యాడ్స్, స్టాటిక్, పార్కింగ్ ఏరియాలు, పూర్తిస్థాయి ఏరియా డామినేషన్ కంటిన్యూగా జరగాలని, కల్వర్టు చెకింగ్, బాంబు, డాగ్స్ స్క్వాడ్‌లతో యాంటీ సబోటేజ్ చెకింగ్, ఆర్ఓపి, క్యాబింగ్లు క్షుణ్ణంగా నిర్వహించాలని, అందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు పూర్తిస్థాయి బ్రేకింగ్ ఈ సందర్భంగా ఐజి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిరోజు గార్బేజిల నుంచి చెత్తను సేకరించి తరలించండి

## కమిషనర్ వైఓ నందన్

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ ప్రక్రియను క్రమం తప్పకుండా చేపడుతూ, 24 గంటల లోపునే గార్బేజిల నుంచి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించేసేలా సిబ్బందిని పర్యవేక్షించాలని కమిషనర్ వైఓ నందన్ శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో వారాంతపు సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. 24 గంటల్లో గార్బేజిల నుంచి చెత్తను సేకరించే విధంగా ప్రణాళికలు రూపొందించుకుని, ఇంటింటి చెత్త సేకరణలో తప్పనిసరిగా తడి, పొడి చెత్తను విడిగా సేకరించేలా పారిశుద్ధ్య సిబ్బందిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. శానిటేషన్ మేస్త్రీలు విధుల్లో బాధ్యతగా వ్యవహరించాలని, విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా డ్రైన్



కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని వ్యాపారాలకు ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరి అని, సచివాలయాల వారిగా సంబంధిత శానిటేషన్ కార్యదర్శులు నూతన వ్యాపారాలను గుర్తించి వ్యాపారస్తులంతా ట్రేడ్ లైసెన్సులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, మలేరియా విభాగం అధికారి జిజియా బాయి, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేశవరం పంచాయతీలో పొలం పిలుస్తోంది



**జలదంకి, మేజర్‌న్యూస్ :** కేశవరం పంచాయతీ పరిధిలోని తిమ్మ సముద్రం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయ శాఖ అధికారిని శ్రీవాణి నిర్వహించారు. సాగులో ఉన్న వరి పంటను పరిశీలించారు. సమగ్ర యాజమాన్యంతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు వివరించారు. సమతుల పోషకాలను పంటలకు అందించడం వలన అధిక దిగుబడులు వస్తాయి అన్నారు. పొటాష్ వినియోగంపై అవగాహన కల్పించారు. సబ్సిడీ.. విత్తనాలను రైతన్నలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తల్లపనేనిమధు సూధన్ నాయుడు, కంచర్ల వినోద్, చిన్నబయ్య గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చలివేంద్రంలో పౌర హక్కుల దినోత్సవం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని చలివేంద్రంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం పౌర హక్కుల దినో త్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. తహ సిల్దార్ సప్న, మండల విద్యాశాఖ అధికారి మధుసూదన్, అధికారులు గ్రామస్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం గురించి అధికారులు మాట్లాడారు. ప్రతి ఒక్కరు తమ హక్కుల గురించి తెలుసుకోవాలని తెలియజేశారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి మానవుడు స్వేచ్ఛగా జీవించే హక్కు కలిగి ఉండాలని ఆ దిశగా రాజ్యాంగం ఉందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కుళాయి కనెక్షన్లు తొలగింపు : ఆర్ఐ కిరణ్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 35వ వార్డు లేక్ వ్యూ కాలనీలో ఇద్దరు భవన యజమానులు గత 21 సంవత్సరంలుగా నగరపాలక సంస్థకు పన్నుల చెల్లించకుండా ఉండడాన్ని అధికారులు గుర్తించి ఇళ్లకు మొదటి చర్యలో భాగంగా మంచినీటి కుళాయి కనెక్షన్ కట్ చేసినట్లు రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ బుధవారం తెలిపారు. అదేవిధంగా 41వ డివిజన్ పరిధిలోని శివగిరి కాలనీలో గత అనేక సంవత్సరాలుగా ఎటువంటి ఆస్తి పన్నులు లేకుండా ముగ్గురు భవన యజమానులు అనధికారికంగా తాగు నీటి కుళాయి కనెక్షన్లను ఏర్పాటు చేసుకొని ,అక్రమంగా నీటిని వినియోగించుకోవడాన్ని గుర్తించిన నగరపాలక సంస్థ అధికారులు వెంటనే సంబంధిత అక్రమ కుళాయి కనెక్షన్లను కట్ చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరపాలక సంస్థ ఆర్ఐ కిరణ్ మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశానుసారం తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నటువంటి కుళాయి కనెక్షన్లను కట్ చేయడం జరిగిందన్నారు. ప్రతి భవన యజమాని ఆస్తిపన్ను, డ్రైనేజీ పన్ను, అదే విధంగా కుళాయి పన్నులు వేయించుకోవాలని, క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు సదరు పన్నులను చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయ అడ్మిన్లు అమీనిటీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## పక్షపాతం లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు



**కలువాయి, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా సంక్షేమ పథకాలను అందజేస్తుందని టిడిపి నేత చల్ల రఘురాం రెడ్డి అన్నారు. సుపరిపాలన తొలి అడుగు మండల కేంద్రమైన కలువాయి. కరెంట్ ఆఫీస్ సెంటర్.నాయి బ్రాహ్మణ కాలనీ. పూసల కాలనీలో బుధవారం ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ కరపత్రాన్ని పంచుతూ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న 'సూపర్ 6' హామీల పురోగతిని ప్రజలకు వివరిస్తున్నామన్నారూ. సంక్షేమ పథకాల అమలు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు కేవలం ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడమే కాకుండా.ప్రజల నుంచి అభిప్రాయాలు సూచనలు కూడా స్వీకరిస్తున్నామని తెలిపారు. పలువురు ప్రజలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల అమలులో వివక్షను ఎదుర్కొన్నామని, కానీ ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో 'సూపర్ 6' పథకాలు ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా అందుతున్నాయని వారు హర్షం వ్యక్తం చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చల్లా విజయభాస్కర్ రెడ్డి. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లేగ దూడల అందాల పోటీలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ఉమామహేశ్వరపురం పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశు గణాభివృద్ధి, జిల్లా పశు గణాభివృద్ధి సంఘం వారి ఆధ్వర్యంలో లేగ దూడల అందాల పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన రైతులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పశు వులను ఏ విధంగా పెంచాలి వాటికి ఏ విధమైన మందులను ఉపయోగించాలి అనే అంశంపై గ్రామ పశు రైతులకు వివరించారు. లేగ దూడలకు ఎటువంటి టీకాలను వేస్తే అనారోగ్యం రాకుండా ఉంటుందో వివరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డీఎల్డీవో డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ రసూల్ అసిస్టెంట్ డైరెక్టర్ కావలి, డాక్టర్ గౌతమ్ బోగోలు పశువైద్యాధికారి, డాక్టర్ మనవరాజు మంగమూరు పశు వైద్యాధికారి, మరియు ఇతర పశువైద్యాల సిబ్బంది స్థానిక టిడిపి నాయకులు గట్టాల సుబ్బయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.